ప్రజాశక్తి

సోమవారం 15 ఏప్రిల్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్పి

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ఘనంగా నివాళులర్పించిన కలెక్టర్, ఎస్పి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక హెచ్‌సిఎం కళాశాల సెంటర్, ప్రకాశం భవనం సమీపంలోని అంబేద్కర్ విగ్రహాలకు ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్‌తో కలసి కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక వివక్షను నిర్మూలించడానికి జీవితాంతం పోరాడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎస్‌పి మాట్లాడుతూ విద్యకు అంబేద్కర్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని, నేటి యువత కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, డిటిసి ఆర్. సుశీల, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ జశ్వంతరావు, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్ర రావు, బిళ్లా చెన్నయ్య, చప్పిడి వెంగళరావు, తొరటి ఆనంద్, బిళ్లా వసంతరావు పాల్గొన్నారు.

అంబేద్కర్ సాక్షిగా తోపులాట

- రెండు పార్టీల కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వివాదం
- మహిళా కార్యకర్తల పట్ల అనుచితంగా ప్రవర్తించారని టిడిపి ఆరోపణ
- రోడ్డుపై బైటాయింపు
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం

ప్రజాశక్తి-బాపట్ల

అంబేద్కర్ జయంతి సందర్భంగా బాపట్లలో అంబేద్కర్ విగ్రహం విగ్రహానికి ఆదివారం నివాళులర్పిస్తున్న నేపథ్యంలో టిడిపి, వైసిపి నాయకులు, కార్యకర్తలు మధ్య తోపులాట జరిగి గందరగోళం పరిస్థితి నెలకొంది. ముందుగా అంబేద్కర్‌కి నివాళు లర్పించేందుకు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, పార్లమెంట్ అభ్యర్థి కృష్ణప్రసాద్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అంబేద్కర్‌కు నివాళుల అనం తరం నరేంద్రవర్మ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన అనంతరం ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతున్న సమయంలో అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వైసిపి బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి అనుచరులతో కలిసి అక్కడికి వచ్చారు. ఈ నేపథ్యంలో టిడిపి కార్యకర్తలకు, వైసిపి కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో పలువురు మహిళా టిడిపి కార్యకర్తల పట్ల వైసిపి కార్యకర్తలు అనుచితంగా ప్రవర్తించి నట్లు మహిళా నేతలు ఆరో పిస్తున్నారు. ఎంపీ అభ్యర్థి మాట్లాడుతుంటే పక్కకు తోసే యటం దారుణమని టిడిపి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వివాదం ▶ 2లో



కోన రఘుపతిని భుజాలపై ఎత్తుకొని నినాదాలు చేస్తున్న వైసిపి కార్యకర్తలు



నరేంద్రవర్మని భుజాలపై ఎత్తుకొని నినాదాలు చేస్తున్న టిడిపి కార్యకర్తలు

రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే..

- చంద్రన్నతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు
- కూటమి ఆత్మీయ సమావేశంలో దామచర్ల, మాగుంట పిలుపు

ప్రజాశక్తి -ఒ ంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని యువత ఆలోచించాలని, సైకో జగన్ పాలనలో యువత జీవితం అంధకారమవుతోందని, చంద్రబాబు నాయుడు పరిపాలనలోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని టిడిపి కూటమి నేతలు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. ఒంగోలు దక్షిణ బైపాస్ రోడ్డులోని ఆస్టోనా ఫంక్షన్ హాలులో బిజెపి-టిడిపి- జన సేన, కూటమి యువత ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు, టిడిపి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యానం చిన్న యోగయ్య యాదవ్ హాజరై మాట్లాడారు. ముందుగా మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఓటు రూపంలో అరాచక పాలనకు చరమ గీతం పాడాలన్నారు. ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ జగన్ పాలనలో యువత ▶ 2లో



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కూటమి నేతలు

ఎన్నికల బహిష్కరణ బోర్డులు తొలగింపు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

'ఎన్నికలను బహిష్కరిస్తున్నాం' అంటూ దర్శిగుంట్ల, బొంతవారిపల్లి గ్రామస్తులు ఏర్పాటుచేసిన బోర్డులను ఆదివారం పోలీసుల సహకారంతో తొలగించారు. తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించకపోవడం పట్ల ఆగ్రహించిన మండలం లోని దర్శిగుంట్ల, బొంతవారిపల్లి గ్రామాల ప్రజలు త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను బహిష్కరిస్తున్నామంటూ ఆయా గ్రామాలలో బోర్డులు ఏర్పాటు చేసిన విషయం విదితమే. దీంతో ఎస్ఐ ప్రేమ్ కుమార్ ఆదివారం ఆయా గ్రామాలను సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పరిష్కరించుకోవాలి గానీ ఎన్నికల బహిష్కరణ సరికాదని తెలిపారు.

జగన్‌కు జెడ్ కేటగిరి ఇవ్వాలి

- దాడి వెనుక టిడిపి పాత్ర ఉంది
- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని వ్యాఖ్యలు
- జగన్‌పై దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జెడ్ కేటగిరి ఇవ్వాలని, భద్రతను పెంచాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోరారు. జగన్‌పై జరిగిన దాడిని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని ఆయన రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా వైసిపి జిల్లా కార్యాలయంలోని ఆయన చిత్రపటానికి బాలినేని పూల మాలలు వేసి.. నివాళులర్పించారు. జగన్‌పై దాడికి నిరసగా అక్కడ వైసిపి కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జగన్ దాడి కుట్రపూరితంగానే జరిగిందని ఆరోపించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి మీద దాడి చేయడం ద్వారా వైసిపి శ్రేణులను భయపెట్టాలనేది ప్రతిపక్షాల ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. దాడి వెనుక తెలుగుదేశం పార్టీ పెద్దలు ఉన్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు వారికే నష్టం చేకూరుస్తాయని చెప్పారు. కూటమి వాళ్లు నిర్వహించే సభలకు జనం లేరని, జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం సభలకు జనం హెూరెత్తుతున్నారని, ఇది చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు పథకం ప్రకారం ▶ 2లో



నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న బాలినేని

అంబేద్కర్ సాక్షిగా తోపులాట

(మొదటిపేజీ తరువాయి)

చోటుచేసుకుంది. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరు పార్టీల హెూరాహెూరీ నినాదాల మధ్య తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందుగా అక్కడి నుంచి బయలుదేరిన కోన రఘుపతి విగ్రహానికి 50 మీటర్ల దూరంలో ఆగిపోయారు. ఎమ్మెల్యే కోన వెనక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ వాహనం బయలుదేరింది. కోన రఘుపతి మధ్యలో వాహనం నిలిపేయడంతో పోలీసులు నరేంద్రవర్మ వాహనాన్ని ముందుకు వెళ్ళనీయలేదు. దీంతో టీడీపీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ఎమ్మెల్యే కోనకు వ్యతిరేక నినాదాలు చేశారు. ఎమ్మెల్యేకి పోలీసులు సర్ది చెప్పి వాహనాన్ని ముందుకు పోనిచ్చారు. దీంతో నరేంద్ర వర్మ వాహనం ముందుకు కదిలింది ఇదే సందర్భంలో డీజే వాహనంపై వైసిపి కార్యకర్తలు రథం బజార్ వైపు వెళుతున్న క్రమంలో టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య మాట మాట పెరిగి తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులు చొరవ తీసుకొని ఇరువర్గాల మధ్య గొడవను నివారించగలిగారు. గడియార స్తంభం వద్ద పెద్ద ఎత్తున చేరుకున్న జనసేన, తెలుగుదేశం కార్యకర్తలు నరేంద్రవర్మ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే కోన తీరుపై మండిపడ్డారు.

టిడిపి కార్యకర్తలే అలజడి సష్టించారు

కోన రఘుపతి

అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం కార్యకర్తలు అలజడి సష్టించారని ఎమ్మెల్యే కోన ఆరోపించారు. రైల్వేస్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కోన రఘుపతి విలేకరులతో మాట్లాడారు. అక్కడ ఏమీ మాట్లాడకుండా వచ్చేశామంటే అది తమ అసమర్థత అనుకోవద్దని అన్నారు. ఇటువంటి రాద్ధాంతం చేయటం తెలుగుదేశం వాళ్లకే చెల్లిందని విమర్శించారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో చోటు చేసుకున్న గందరగోళం ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే..

(మొదటిపేజీ తరువాయి)

గంజాయి మత్తులో ఊగుతున్నారన్నారు. యువతకు ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ యువత సమస్య పెరిగిందన్నారు. జాబ్ క్యాలెండర్ ఊసే లేదని, యువత జీవితాలు బాగుపడాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు పాలన రావాలన్నారు. యువత బాగా ఆలోచించి, సైకో జగన్ రెడ్డి సర్కార్ ను గద్దె దించాలన్నారు. ఎన్నడులేని విధంగా ఒంగోలులో బాలినేని ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తున్నారని, యువతను గంజాయి మత్తులోకి దించి, టిడిపి నేతలపై ఉసిగొల్పుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఏపికి అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చారన్నారు. యువతకు జాబ్ రావాలంటే బాబు అధికారంలోకి రావాలన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ను గెలిపించాలన్నారు. బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యానం చిన్న యోగయ్య యాదవ్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం అబివృద్ధి చెందాలంటే ఎన్డీయే కూటమి నేతలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి, కామేపల్లి శ్రీనివాసరావు, కమ్మ వెంకటేశ్వర్లు, కొఠారి నాగేశ్వరరావు, దాయనేని ధర్మ, చుండి శ్యామ్, వై.శశికాంత్ భూషణ్, రావుల పద్మజ, ఆర్ల వెంకటరత్నం, టి.అనంతమ్మ, పసుపులేటి సునీత, కె.కుసుమ కుమారి, నాళం నరసమ్మ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు మలగా రమేష్, చిట్టెం ప్రసాద్, చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, బిజెపి నాయకులు బొద్దులూరి ఆంజనేయులు, హరి ప్రసాద్, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-పుల్లలచెరువు: సామాజిక విప్లవకర్త అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని పుల్లలచెరువు ఎంపిడివో పిజె విలియమ్స్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పుల్లలచెరువు బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపిపి వెంకటయ్య, గ్రామ సర్పంచ్ బడిపాటి ఓబులు,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి



ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులు, తదితరులు

గ్రామాలలో సంక్షేమం, అభివృద్ధి చేయడమే టిడిపి లక్ష్యమని దర్శి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆదివారం దర్శి నగర పంచాయతీలోని 12, 17వ వార్డుల్లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఇంటింటి ప్రచారం చేశారు. అదేవిధంగా సాయంత్రం మండలంలోని తూర్పుచౌటపాలెం, శామంతపూడి గ్రామాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదు సంవత్సరాలలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి లేదని అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు అయితేనే ఈ రాష్ట్రానికి మరింత మేలు జరుగుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. అదేవిధంగా దర్శిలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత సాగర్ పాల్గొన్నారు. ఆర్యవైశ్యులందరూ తమకే పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, శోభారాణి, దారం సుబ్బారావుతోపాటు నాయకులు మారం శ్రీనివాస్‌రెడ్డి, వెలుగొండారెడ్డి, పోకిరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

1179 క్యూసెక్కులు విడుదల

ప్రజాశక్తి-దర్శి: దర్శిలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు సాగర కాలువలో ఒంగోలు బ్రాంచ్ కెనాల్‌కు ఆదివారం 1,179 క్యూసెక్స్ నీరు విడుదల అయినట్లు అక్బర్ బాషా తెలిపారు. ఆదివారం ఒంగోలు బ్రాంచ్‌కి నీరు చేరుకున్నప్పుడు ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తక్కువగా ఉన్నందున తాగు నీటి అవసరాల కోసం ఐదు టీఎంసీలు సాగర్ కుడి కాలువ నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. మన జిల్లాకు 85 బై మూడు వద్ద 2000 క్యూసెక్కులు నీరు విడుదలయ్యాయని అన్నారు. అదేవిధంగా దర్శి బ్రాంచ్ 1470 క్యూసెక్కులు నీరు విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నీటిని దర్శి కనిగిరితో పాటు చంద వరం, లక్ష్మీపురం, మార్కాపురం, దూపాడు, రామతీర్థం 9 స్కీములకు తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేశామన్నారు. ఎవరు నీటిని పక్కకు మళ్లిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వేసవిలో సాగర్ నీరు లేనందున తాగునీటి అవసరాల కోసం మాత్రమే విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

వంద కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల


కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

దోర్నాల పట్టణంలో ఆదివారం టిడిపిని వీడి వివిధ గ్రామాలకు చెందిన వంద కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంధర్బంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంధర్భంగా అజితారావు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి, వైసీపీలు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరచిన తొమ్మిది గ్యారంటీల గురించి తెలిపారు. మహిళా మహాశక్తి పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతి సంవత్సరం రూ. రెండు లక్షలు వరకు రైతు రుణమాఫీ, రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంలో మద్దతు ధర, మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా రూ. 30 లక్షలు, రాష్ట్రం ద్వారా 2.25 లక్షల ఉద్యోగాలు, పది సంవత్సరాలు ప్రత్యేక హోదా కల్పిస్తుందన్నారు. ఉపాధి హామీకి కనీసం రూ. 400 వేతనం, ఇళ్లు లేని వారికి రూ.5 లక్షలతో ఇళ్లు, వృద్ధులకు, వితంతువులకరూ. 4 వేలు, విభిన్న ప్రతిభావంతులకు రూ.6 వేలు చొప్పున కాంగ్రెస్ పార్టీ అందజేస్తుందన్నారు. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జబ్బార్, జనిగొర్ల వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, అల్లూరయ్య, లింగయ్య, చెంచయ్య, ప్రభుదాసు, అచ్చిరెడ్డి, వెంకటరెడ్డి, రాజయ్య, ఇజ్రాయేలు తదితరులు ఉన్నారు.

జగన్‌కు జెడ్ కేటగిరి ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

దాడులకు పాల్పడుతున్నాయని చెప్పారు. ఒంగోలులో తన కోడలి మీద, వాలంటీర్ మీద ఇటీవల జరిగిన దాడి కూడా ఇదే కోవకు వస్తుందన్నారు. ఎవరెన్ని చేసినా రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపికి 150 స్థానాలు వస్తాయని చెప్పారు. దళితులకు అండగా జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన చేస్తున్నారని, అంబేద్కర్ స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు మరలా ఆయన తిరిగి సిఎం అవుతారని చెప్పారు. దాడి వెనుక నిజానిజాలు అన్నీ త్వరలోనే బయట కు వస్తాయని బాలినేని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, వైసిపి నగర అధ్యక్షులు కటారి శంకర్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతిరావు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు పసుమర్తి గోపిచంద్, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ వెంకయ్య, మహిళా నాయకులు సువర్ణ, బడుగు ఇందిరా, తదితరులు పాల్గొన్నారు. తరువాత హెచ్‌సిఎం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బాలినేని శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి
సోమవారం 15 ఏప్రిల్ 2024

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒంగోలు బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, జాతి నిర్మాణం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేంద్ర, శ్రీనివాసులు, ఎస్‌కే బషీర, ప్రసన్న, లక్ష్మయ్య, పిచ్చయ్య, శాంతకుమారి, రత్తమ్మ పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

పట్టణంలో రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒంగోలు బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పెద్దిరాజు, బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పల్లా మాలకొండరావు, బారా ఇమామ్, కనిగిరి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, కోశాధికారి పట్నం నర్సింహులు, చింతలపూడి తిరుపాల్, బొప్పరాజు సుబ్బారావు, చింతలపూడి వాసు, కనిగిరి మనోహర్రావు, రామ్మోహన్ టీచర్, చింతం కొండయ్య, పాకల శీను, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

పెద్దారవీడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు వై వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకులు వై వెంకటేశ్వరరెడ్డి అంబేద్కదర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లు వెంకటరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: రాబోయే 2029 నాటికి రాజ్యాంగ మార్పులు ఉంటాయని కేంద్ర బిజెపి ప్రభుత్వం చెబుతున్న మాటలను చూస్తుంటే ప్రజలను భయభ్రాంతులకు చేస్తున్నట్టు అనిపిస్తుందని సిపిఎం నాయకుడు ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం రామలింగాపురం గ్రామంలో భారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు రాయల మాల కొండయ్య, ఎం రాణి, కె లక్ష్మి, కరుణ రాణి, నాగమ్మ, వరలక్ష్మి, మల్లేశ్వరి, జయకుమారి, ధనలక్ష్మి, నాగేశ్వరి, చెన్నమ్మ, రమాదేవి, మరియమ్మ, చక్రిరావు, బాలకృష్ణ, దేవరాజు, సురేష్ పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మురహరి నర్సయ్య అధ్యక్షతన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, చావలి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి బుజ్జి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, దొడ్డిచింతల సర్పంచ్ బ్రహ్మారెడ్డి, పెంచికల రామకృష్ణ, రాజారామిరెడ్డి, కోటపాటి శేషయ్య, కొడాలి దశరథ, కుందురు నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ కత్తి కిషోర్, సుమిత్ర తిరుపతిరెడ్డి, కోటయ్య, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

పిసిపల్లి: మండలంలోని మారెళ్లలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు సత్తెనపల్లి కోటేశ్వరరావు, కనపర్తి శ్రీను, బడుగు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చీరాల: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహనీయులని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఎంపీ, చీరాల ఎమ్మెల్యే అభ్యర్థులు కృష్ణ ప్రసాద్, ఎంఎం కొండయ్య అన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ముక్కోణం పార్కు వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చీరాల గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, సీనియర్ నాయకులు సజ్జా వెంకటేశ్వరరావు, యువ నాయకులు గౌరీ అమర్నాథ్, గంజి పురుషోత్తం, గజవల్లి శీను, మొహిద్దీన్, అవ్వారు సాంబయ్య, జగదీష్, అందే ఉమామహేశ్వరరావు, తారక్, గూడూరు



కనిగిరిలో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

శివరాం ప్రసాద్, మంచాల రామిరెడ్డి, కారంపూడి పద్మిని, కర్పూరపు సుబ్బలక్ష్మి, భాగ్యలక్ష్మి, నాగేశ్వరమ్మ, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహనీయులను ఆయన ఆదర్శాలు అందరూ కొనసాగించాలని కెవిపిఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని సందర్భంగా కెవిపిఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సామాజిక న్యాయాన్ని కాపాడుకోవాలని ఎల్ జయరాజు అన్నారు. దేశంలో ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ రోహిత్ వేముల చట్టాన్ని అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీ అత్యాచారక నిరోధక చట్టాన్ని బలోపేతం చేయాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పి కొండయ్య, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎన్ బాబురావు, పట్టణ సిపిఎం కమిటీ కార్యదర్శి లింగం జయరాజు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ నారపరెడ్డి, కుర్ర రామారావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కుర్ర శ్రీనివాసరావు, యుటిఎఫ్ నాయకులు బి సుబ్బారావు, కే వెంకటేశ్వర్లు, భగవాన్ దాసు, దళిత బహుజన నాయకులు జె వెంకటేశ్వర్లు, ఎస్‌జె చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: భారతదేశంలోని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం వెలిగండ్లలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పౌలు రాజు, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోన వెంకటయ్య, గోన దేవా, వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కే మీంద్రభూపాల్‌రెడ్డి, కర్నాటి భాస్కరరెడ్డి, మీనిగా కాశయ్య, ఒంగోలు శీను, కొండు విజయభాస్కర్‌రెడ్డి, కేలం చంద్ర, జయపాల్, కారంపూడి వెంకటేశ్వర్లు, బాలకోటయ్య, పోకల పుల్లారెడ్డి, బొప్పరాజు లక్ష్మీనారాయణ, కర్నాటి వెంకటేశ్వర్లు, పల్నాటి పెద్దకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, జాతి నిర్మాణం కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరకాలం నిలిచి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆశిష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ టపావలి, ఇతర సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

చీరాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి పిరికిపంద చర్య అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి వెంకటేష్ తన అనుచరులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ముందుగా విజయవాడలో జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ చీరాల నియోజకవర్గంలో శాంతియుతంగా నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వెంకటేష్ బెరాక ప్రార్థన మందిరంలో పాస్టర్ల ఆహ్వానం మేరకు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోనే కల్యాణ మండపంలో జరిగిన రజకుల ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం జయంతిపేటలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన హాజరయ్యారు. ఆయా కార్యక్రమాలలో మాజీ ఎంపీ చిమటా సాంబు, చైర్మన్, వైస్ చైర్మన్, పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర డైరెక్టర్స్, జిల్లా నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు, కరణం అభిమానులు పాల్గొన్నారు.

సిఎస్ పురం: స్థానిక టిడిపి కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషి మరువలేనిదని తెలిపారు. బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వెంగయ్య, ఎంసీ మాలకొండయ్య, మండల ఎస్సీ సెల్ నాయకులు యేసురత్నం, మన్నేపల్లి శ్రీనివాసులు, బొబ్బూర్ రమేష్, శ్రీనివాస్ వర్మ, రామకృష్ణంరాజు, దాసరి మల్లికార్జున, బిజెపి నాయకులు ఇండ్ల సత్యం, సిఎస్ పురం సర్పంచ్ శ్రీరాం పద్మావతి, బత్తుల వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ పురం రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక నరాయణస్వామి కాంప్లెక్స్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. ఎస్ తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇర్ల కొండయ్య, కరీముల్లా, పెద్దన్న, వెంకటయ్య, రాజేష్, షేక్ నాయబ్ పాల్గొన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వైసీపీ మండల అధ్యక్షుడు బి వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు బి రమణయ్య (టైగర్), మేకల బాలు, బైరెడ్డి తిరుపతిరెడ్డి, షేక్ గౌస్, వాడా లక్ష్మిరెడ్డి, పులిమి ఆదినారాయణ, ఎం పెద్దన్న, ఎస్ వాసు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

కేవీపీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కోవిలాంపాడు గ్రామంలో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ బిజె రత్నం, డోలా తిరుపతయ్య, సర్పంచ్ షేక్ ఖాదరుభీ బుజ్జి, కె వెంకటేశ్వరరెడ్డి, కదిరి పార్థసారథి, భువనగిరి వెంకటయ్య, ఊసా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జెఎస్ ఆనంద్ బాబు, తోట శ్రీనివాసులు, హమ్మద్, పాల్, ఎస్‌ఆర్ ఖాదర్, తిరుపతయ్య పాల్గొన్నారు.

కొమరోలు: కొమరోలు మండలంలోని అల్లినగరం శ్రీ మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎన్‌వి నారాయణ, కే సుజాత, కోటేశ్వరరావు, ప్రకాశరావు, చంద్రమోహన్, గురువయ్య, బాలాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిపాడు: అంబేద్కర్ జయంతిని మండలంలోని ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి మేరుగు నాగార్జున పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా జనసేన, టిడిపి నాయకులు జయంతి వేడుకలను నిర్వహించారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో..

కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను మద్దిపాడులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురామ్ హాజరై మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి యు వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కాకుమాను సుబ్బారావు, రైతు సంఘం నాయకులు కనపర్తి సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న గుంటక తిరుపతిరెడ్డి

ఓర్వలేకే ముఖ్యమంత్రిపై రాళ్ల దాడి

జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి

ప్రజాశక్తి-వెలిగండ్ల

జనక్షేత్రంలో అడుగడుగునా బస్సు యాత్రను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని చూసి తెలుగుదేశం పార్టీ వారు తట్టుకోలేకపోయారని అందుకే ఆయనను లక్ష్యంగా చేసుకుని హత్యాయత్నానికి పాల్పడ్డారని దీనికి పూర్తిగా చంద్రబాబు నాయుడు బాధ్యత వహించాలని వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌ను హత్య చేయాలనే ముందస్తు వ్యూహంలో భాగంగానే ఈ పథకం రచించారని ఆయన అన్నారు. 175కు 175 అసెంబ్లీ స్థానాలు, 25కు 25 పార్లమెంటు స్థానాలు సాధించడమే లక్ష్యంగా వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్వహించిన సిద్ధం సభలో చరిత్రలో కనీవినీ ఎరుగని స్థాయిలో జరిగాయి. ఈ సభలకు లక్షల సంఖ్యలో ప్రజలు పోటెత్తుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా రాబోయేది మరల వైసిపి ప్రభుత్వమేనని, ప్రజలు ఇది గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. మండల వైసిపి కన్వీనర్ గర్జన వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, ఎలికా రమణయ్య, ఏఎంసి డైరెక్టర్ బొబ్బా వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ మారం వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తుల కృష్ణారెడ్డి, బొబ్బా సోమిరెడ్డి, కేలం చంద్రశేఖర్ రెడ్డి, గంజి రవీంద్రారెడ్డి, తాతపూడి నాని, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-సిఎస్ పురం

స్థానిక బస్టాండు సెంటర్‌లో రేనాటి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌వి మాట్లాడుతు వేసవి కాలంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రంను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేనాటి బ్రదర్స్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ శ్రీరాం పద్మావతి, టీడీపి మహిళా నాయకురాలు లక్ష్మి, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, బాబ్బూరి రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రపంచ మేధావి, నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం యర్రగొండపాలెంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, ఏఎంసి వైస్ చైర్మన్ కొర్రపోలు జయరావు, నాయకులు రాములు నాయక్, బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అందరివాడు అంబేద్కర్: ఆమంచి

ప్రజాశక్తి-చీరాల


నివాళులర్పిస్తున్న ఆమంచి

అందరి ఆరాధ్యుడు, ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అందరూ కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. నేటి తరం ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఆయన వెంట మాజీ ఏఎంసి చైర్మన్ మార్పు గ్రేగోరి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బిజెపి నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, సోషలిజం వంటి అంశాల్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, సమాజ్ వాది, ఆప్, విసికె పార్టీల ఇండియా కూటమి స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం నిరసన తెలిపారు. సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోడీ పాలనలో ప్రజాస్వామ్యానికి అర్థం మారిపోతుందని అన్నారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామనే దుర్మార్గకరమైన పద్ధతుల్లో వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నికల్లో ప్రతిపక్షాలను కట్టడి చేసేందుకు బిజెపి పూనుకుందని అన్నారు. ఢిల్లీ సిఎం కేజ్రివాల్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని, ప్రతిపక్ష



బాపట్ల రైల్వే స్టేషన్ అంబేద్కర్ బొమ్మ వద్ద ఇండియ నిరసన

నాయకులపై ఈడి నోటీసులు జారీ చేసి ఏక్షణాన్నైనా అరెస్టు చేస్తామనే పద్ధతుల్లో మాట్లాడుతున్నారని అన్నారు. కెనడా, అమెరికా, జర్మనీ వంటి దేశాలు భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని గురించి ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానిస్తున్నాయంటే బిజెపి దుర్మార్గపు చర్యలు ఏ విధంగా ఉన్నాయో గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో బిజెపి మతోన్మాద శక్తులను దూరంగా తరిమికొట్టే దిశగా ఇండియా కూటమి ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ, టిడిపికి వేసే ఓట్లు బిజెపికి వెళ్తాయని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని ప్రశ్నించే స్థితిలో టిడిపి, వైసిపి లేవన్నారు. బిజెపితో రెండు పార్టీలు అంటకాగుతూ రాష్ట్రానికి ద్రోహం చేశాయని అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు మాట్లాడుతూ బిజెపి దేశంలో మత కల్లోలం సృష్టించే శక్తులను ఈ ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని అన్నారు. సిపిఐ కార్యదర్శి జెబి శ్రీధర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రమేయం లేని మతోన్మాద శక్తులను ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుని దేశాన్ని కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, కె నాగేశ్వరరావు, కుమార్, శరత్, శ్యామ్యుల్, ఐద్వా నాయకురాలు సుభాషిణి, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు పఠాన్ రాజేష్, దండు రేణుక, దేవరాజ్, సాగర్ ప్రభుదాస్, సమాజవాది పార్టీ నాయకులు బోయిన సూరిబాబు, కాండ్రు శరత్ కుమార్, మోర్ల చిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో వరికూటి అశోక్‌బాబు

వైసిపితోనే సంక్షేమ పాలన

ప్రజాశక్తి - వేమూరు


చుండూరు మండలం యడ్లపల్లిలో వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను, సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరించి రానున్న ఎననికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. సిఎం జగన్ ఓడిపోతే సంక్షేమం ఆగిపోతుందని అన్నారు. పథకాలు ఉండవని, వాలంటీర్ వ్యవస్థ రద్దవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ, వలివేరు సర్పంచులు, కార్యకర్తలు, రాజీనామాలు చేసిన వాలంటీర్లు పాల్గొన్నారు.


సోమవరప్పాడు ప్రచారంలో గొట్టిపాటి రవికుమార్

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు

ప్రజాశక్తి - మేదరమెట్ల

టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సోమవరప్పాడు కాలనీలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తు చేశారు. టిడిపి అధికారంలోనికి వస్తే ఏ పనులు చేయనున్నారో వివరించారు. ఇంటింటికి తిరిగి ఓటర్లతో మాట్లాడారు. ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని కోరారు.


విలేకర్ల సమావేశంలో ఎస్‌టి నాయకులు దారు నాయక్

'జగన్‌ను ఇంటికి పంపాలి'

ప్రజాశక్తి - పర్చూరు

రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపాలని టిడిపి ఎస్‌టి సెల్ అధ్యక్షులు దారు నాయక్ కోరారు. మండలంలోని అడుసుమల్లి టిడిపి సీనియర్ నాయకులు కారుమంచి కృష్ణ గృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల 16 పథకాలను వైసిపి రద్దు చేసిందని అన్నారు. ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. తండాల్లో గూడాల్లో మంచినీటి సమస్యతో విలవిల్లాడుతున్నారని అన్నారు. తాగునీళ్ల ఇవ్వలేని ప్రభుత్వానికి ఓటు వేయటం దేనికని అన్నారు. సమావేశంలో ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఇల్లా శ్రీనివాసరావు, పాలపర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పోపూరి శ్రీనివాసరావు, మక్కెన శేఖర్ బాబు, అశోక్, మువ్వా వీరయ్య, జమ్మిగుంపల మాధవరావు పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌రూంకు ఈవీఎంలు..

ప్రజాశక్తి - పర్చూరు

ఈవిఎంలు మిషన్లు స్ట్రాంగ్ రూములకు చేరుకున్నాయి. స్థానిక భవనం అంజిరెడ్డి, తులాబందుల అర్జునయ్య జూనియర్ కళాశాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముకు 362ఈవీఎంలు, 448వివిపిటీలు, బాపట్ల పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి 359ఈవీఎంలు, 430వివిపిటి రిటర్నింగ్ అధికారి జి రవీందర్, తహశీల్దారు సుబ్బయ్య, నాగరాజు పర్యవేక్షణలో చేర్చారు. ఈవిఎంల ర్యాండమైజేషన్ అనంతరం కట్టుదిట్టమైన భద్రత కల్పించినట్లు ఆర్ఓ తెలిపారు.

ఆనందబాబు సమక్షంలో టీడీపీలో చేరిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సమక్షంలో పల్లికోన గ్రామానికి న్యాయవాది మద్ద నాంచారయ్య, ఇతరులు టిడిపిలో ఆదివారం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆనంద బాబు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వైసిపి పాలనలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, అలజడులు, అభివృద్ధి నిరోధక చర్యలను అడ్డుకునేందుకు చంద్రబాబును గెలిపించుకోవాలని కోరారు. విజయవాడలో విద్యుత్తును తీసివేసి తన వ్యక్తుల చేత దాడి చేయించుకుని దానిని ప్రతిపక్షాలపై రుద్దేందుకు సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో కోడి కత్తి, ఈ ఎన్నికల్లో రాయి దాడి పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. రాజధాని, పోలవరం నిర్మాణం వంటి అనేక అంశాలు


నాంచారయ్యకు కండువా కప్పుతున్న ఆనంద్ బాబు

చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తనుగుంట్ల సాయిబాబా, వై కరణ శ్రీనివాసరావు, బట్టు మల్లికార్జునరావు, ఎడ్ల జయశీలరావు, కనపర్తి సుందర్రావు, మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాద్, వామనపల్లి కోటేశ్వరరావు, పల్లికోన మాజీ సర్పంచ్ రామకోటేశ్వరరావు, కుమారస్వామి, రాయన ప్రసాద్ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

యద్దనపూడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైసిపి ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, సొసైటీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు తమ అనుచరులతో ఇసుక దర్శిలోని ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించారు. పూనూరు, యద్దనపూడి సొసైటీ అధ్యక్షులు పావులూరు శ్రీనివాసరావు, చింతపల్లిపాడు చెందిన వైసిపి సీనియర్ నేత గోరంట్లసాంబశివరావు, గన్నవరం ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్ కుమార్, గన్నవరం వైసిపి సీనియర్ నేతలు నర్రా పాపారాయుడు, సోమేపల్లి స్వాములు, గడ గుట్టూరు శ్రీధర్, నర్రా శ్రీనివాసరావు, చెరుకూరి నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీహరిరావు, చెరుకూరి వేణుబాబు, సోమేపల్లి వీరాస్వామి, నర్రం వెంకటేశ్వర్లు మున్నంగివారి పాలెం సీనియర్ నేత అనిల్ కుమార్ టిడిపిలో చేరారు. మార్టూరు మాజీ సర్పంచ్ కేలావత్ దేవునిదయ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పర్చూరు ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ కృష్ణంశెట్టి రమేష్, కోట మధు, రాజుపాలెంకు


టిడిపిలో చేరిన వారితో ఎంఎల్‌ఎ ఏలూరి

చెందిన ఎఎంసి మాజీ చైర్మన్ జాస్తి వెంకట నారాయణ బాబు, ఎంపీటీసీ జాస్తి హేమలత, సర్పంచ్ గర్నపూడి కోటమ్మ చిన్నబ్బాయి, మాజీ సర్పంచ్ జాస్తి గోపాలకృష్ణ, ఉప సర్పంచ్ కొమెర వెంకటేశ్వర్లు టిడిపిలో చేరారు.

యద్దనపూడి : మండలంలోని పలువురు స్థానిక ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు సమక్షంలో టిడిపిలో ఆదివారం చేరారు. వారికి టిడిపి కండువాలు కప్పి ఎంఎల్‌ఎ ఆహ్వానించారు. కార్యక్రమంలో సీతయ్య, వింజనంపాడు మాజీ సర్పంచ్ సుబ్బరామయ్య, కె నాగేశ్వరావు, జి సాంబశివరావు, వెంకట స్వామి పాల్గొన్నారు.

ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును అందరూ వినియోగించుకున్నప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించినట్టు అవుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషా పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఆదివారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సత్తిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ డిబోరా, మత్స్య శాఖ ఎ డి సైదా, జిల్లా లోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ అధికారులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా


ప్రచారంలో గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్

ఎన్నికల ప్రచారంలో హర్షవర్ధన్

ప్రజాశక్తి - సంతమాగులూరు

జగన్ నిరంకుశ పాలనలో విసిగిపోయిన ప్రజలు రానున్న ఎన్నికల్లో వైసిపిని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ తెలిపారు. మండలంలోని సజ్జాపురంలో తన తండ్రి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంచారు. టిడిపి అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాలను వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తేలప్రోలు రమేష్, ధూపాటి ఏసోబు, కంచేటి మురళి, వి లక్ష్మయ్య, అనంతవరపు దేవా, అనంతవరపు శ్యాంబాబు, గొట్టిపాటి అజయ్ కుమార్, కొనికి గోవిందమ్మ, మాదాల సుబ్బారావు పాల్గొన్నారు.


ప్రచారంలో వైసిపి అభ్యర్థి డాక్టర్ గణేష్

జగన్ పాలనలోనే సంక్షేమం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే సంక్షేమం ప్రతి ఇంటికీ చేరిందని వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ పేర్కొన్నారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. తన తల్లి మాజీ మంత్రి ఈవూరి సీతారావమ్మ నుండి నియోజకవర్గంలో సంబంధాలు కలిగి అవసరమైన వారికి వైద్య సహాయం చేస్తున్న డాక్టర్ గణేష్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు సహకారంతో ప్రచారం చేస్తున్నారు. మోపిదేవి కుమారుడు రాజీవ్, డాక్టర్ గణేష్ కుమారుడు సృజన్ వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. పేదల ఇళ్ల వద్దకే సంక్షేమం, ప్రభుత్వ సేవలు అందించినట్లు తెలిపారు. పేదల ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. తర్వాత చేయబోయే అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రజాశక్తి
సోమవారం 15 ఏప్రిల్ 2024

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా స్తానిక అంబేద్కర్ భవనం నందుగల అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సంతనూతలపాడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దర్శి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును మంత్రి నాగార్జున కట్ చేశారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అని పేర్కొన్నారు,. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుడంగుంట విజయ వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి జడ్పిటిసి దుంపా రమణమ్మ సొసైటీ చైర్ పర్సన్ దుంపా యలమందరెడ్డి వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్ర, మాగుంట గెలుపు.. అభివృద్ధికి మలుపు

మాగుంట సమక్షంలో 200 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరిలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి కనిగిరి మండలం నందన మారెళ్ల వద్ద కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనిగిరి మండలం నందన మారెళ్ల, గానుగపెంట, బడుగులేరు, ఎడవల్లి, దిరిశవంచ, ఎర్ర ఓబనపల్లి తదితర గ్రామాలకు చెందిన 200కు పైగా కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. వారికి మాగుంట శ్రీనివాసులు రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారన్నారు. కనిగిరి అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి అయిన తనను గెలిపించడం అభివృద్ధికి మలుపు అని తెలిపారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందించాలని, తద్వారా సంక్షేమ పాలన సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్లో జరిగిన ఆరు మండలాల టిడిపి నాయకులతో



టిడిపి ఎంపీ అభ్యర్థి మాగుంటకు, ఉగ్రకు గజమాల వేస్తున్న అభిమానులు

జరిగిన సమావేశంలోనూ, అంబేద్కర్ జయంతి కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాగుంట రాఘవరెడ్డి, టిడిపి నాయకులు కుందురు తిరుపతిరెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, పిచ్చల శ్రీనివాసరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, పల్లా మాలకొండయ్య, చింతలపూడి తిరుపాలు, చెరుకూరి నరసింహారావు, చింతలపూడి వాసుదేవరావు, కొబ్బరి బోండాలు సుబ్బారావు, ఈదర రవికుమార్, షేక్ బారా ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచిన శ్రీ గౌతమి కళాశాల విద్యార్థులు

శ్రీ గౌతమి కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చీరాల

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి ఉన్నత భవిష్యత్తుకు మార్గదర్శిగా బాటలు వేయడమే శ్రీ గౌతమి కళాశాల విద్యాసంస్థల ముఖ్య లక్ష్యం అని గౌతమి విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఎంవి అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో శ్రీ గౌతమి కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఇంటర్మీడియట్ బోర్డు గురువారం ప్రకటించిన ఫలితాలలో జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో వి జయదుర్గ 465 మార్కులు సాధించి బాపట్ల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా బైపిసి విభాగంలో సజ్జా చైతన్య వాణి 427, దేవరపల్లి కమలకుమారి 425 మార్కులు సాధించారు. అదే విధంగా సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో మద్ద రామ్ చరణ్ 983, చిమటా గణేష్ జీ 983 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో గుజ్జనపూడి మేరీ 978, బొమ్మినేని వెంకట అశ్వని 977 మార్కులు సాధించారు. మొత్తంగా తమ విద్యార్థులు 93 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలందరికీ శ్రీ గౌతమి విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఎంవి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఇండియా వేదిక అభ్యర్థిని గెలిపించండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కేంద్రంలోని మతతత్వ బిజెపి పార్టీని, రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని, అవకాశవాద ధోరణితో బిజెపితో పొత్తు పెట్టుకున్న టీడీపీ కూటమిని ఓడించాల్సిన రాజకీయ కర్తవ్యం ప్రజలపై ఉన్నదని, ఇండియా వేదిక అభ్యర్థిని గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. ఆదివారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కేంద్రంలో గత పది సంవత్సరాల నుంచి మతతత్వ బిజెపి పరిపాలిస్తున్న నేపథ్యంలో సామాన్య ప్రజానీకానికి మేలు జరగకపోగా మత విద్వేషాలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మేలు చేస్తూ దేశ లౌకిక వ్యవస్థకు ముప్పు తెస్తోందని అన్నారు. రాబోయే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం దేశంలోని ప్రజాస్వామ్య, లౌకికవాద పార్టీలు ఒక కూటమిగా ఏర్పడ్డాయన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు ఇండియా వేదిక అభ్యర్థి బూదాల అజితారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జగన్ భయపడడు: దద్దాల

ప్రజాశక్తి-కనిగిరి

విజయవాడలో మేమంతా సిద్ధం రోడ్ షోలో జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఆదివారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైసీపీ కార్యకర్తలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి అభిమానులు ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గత 15 రోజులుగా సీఎం జగన్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రోడ్ షోకి వస్తున్న స్పందన చూసి టీడీపీ ఓర్వలేక ఇటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. ఈ చర్య సమంజసమైనది కాదన్నారు. ప్రజాస్వామ్యం అన్నిటి కంటే గొప్పది, 2024 మే13న జరగబోయే ఎన్నికల్లో 2019 ఫలితాలే రిపీట్ అవుతాయన్నారు. జూన్ 4న ఇదే తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో లేకుండా చేసే బాధ్యతను ప్రజలు తీసుకుంటారని అన్నారు. అనంతరం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.



ప్రతిభ కనబరిచిన విజ్ఞాన భారతి విద్యార్థులు

విజ్ఞాన భారతి విజయ ప్రభంజనం

ప్రజాశక్తి-చీరాల

సీనియర్ ఇంటర్-2024 ఫలితాలలో విజ్ఞానభారతి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రాజీలేని క్రమశిక్షణతో పాటు అంకిత భావం కలిగిన నిష్ణాతులైన అధ్యాపక బృందం యొక్క శిక్షణతో పాటు యాజమాన్య మార్గదర్శకత్వమే విద్యార్థుల అత్యున్నత విజయాలకు కారణమని కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మేజర్ తోట రోశయ్య తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో సంగుల అక్షర 987 మార్కులు, బైపిసి విభాగంలో గోగనబోయిన వర్షిణి 981 మార్కులు, సాధించి రికార్డు సృష్టించారు. అదే విధంగా జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎస్ తనుశ్రీ చౌదరి, షేక్ రాహత్ 464 మార్కులు సాధించారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో గొర్రెముచ్చు నిర్మలాదాస్ 409 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో డైరెక్టర్స్ టి భూపేంద్రరావు, ఎం బ్రహ్మయ్య, జి సుబ్బారావు, అకడమిక్ డైరెక్టర్ జి రామాంజనేయులు, ప్రిన్సిపాల్ పి నాగమల్లేశ్వరరావు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

రౌడీషీటర్లపై పోలీసు నిఘా

ప్రజాశక్తి-వేటపాలెం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లపై నిరంతరం పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్లు చీరాల రూరల్ సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతి రౌడీషీటర్‌పై నిరంతరం పోలీస్ నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పేదలకు సంక్షేమ పథకాలు: మంత్రి మేరుగ

ప్రజాశక్తి సంతనూతలపాడు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతికి తావు లేకుండా రూ 2 లక్షల 80 వేల కోట్లతో అర్హత కలిగిన లబ్ధిదారులకు బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లోకి నగదును బదిలీ చేశారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సంతనూతలపాడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మేరుగు నాగార్జున పేర్కొన్నారు. మండలం లోని పేర్నమిట్ట పరిధిలోని పాలకేంద్రం సమీపంలోని లింగారెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి నాగర్జున మాట్లాడారు. అర్హులైన పేద వర్గాలకు సీఎం జగన్ పాలనలో పలు సంక్షేమ పథకాలను కేటాయించినందుకు గాను రాష్ట్రంలో గతంలో కన్నా నేడు పేదరికం శాతం తగ్గినట్లు మంత్రి నాగార్జున పేర్కొన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి 2019లో ప్రజలకిచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారన్నారు. మే 13 జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించి జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేయాలని కోరారు. ఈ సమావేశంలో చీమకుర్తి జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు కే విజయ్ కుమార్, కే సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత

ప్రజాశక్తి-వెలిగండ్ల

తెలుగుదేశంలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని కనిగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ ముక్కుఉగ్ర నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం వెలిగండ్ల మండలం మోటుపల్లి గ్రామంలో ముక్కు వెంకటేశ్వరరెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, నరసింహులుతో పాటు 50 కుటుంబాలు వైసిపి నుంచి తెలుగుదేశంలోకి కుటుంబాలు చేరాయి. వీరిని టిడిపి అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మి తెలుగుదేశం పార్టీలో వచ్చిన వారికి తప్పక న్యాయం చేస్తానని వెలిగండ్ల మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఆయన తెలిపారు. అంతేగాక తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఆరు మేనిఫెస్టోల వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకులంలో నూరు శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-రాచర్ల

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో రాచర్ల మండలం రాచర్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకులం నూరు శాతం ఫలితాలు సాధించినట్లు గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ ఏ విజయ సంజీవని తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మొత్తం 57 మంది పరీక్షలు రాయగా అందులో ఎంపీసీ గ్రూపునకు చెందిన మార్టూరు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన జె దివ్య 1000 మార్కులకు 946 మార్కులు, బైపీసీ గ్రూపు విద్యార్థిని అర్ధవీడు మండలం బొల్లుపల్లి గ్రామానికి చెందిన జే దింపుల్ 952 మార్కులు సాధించారని, మిగతా 55 మంది కూడా మంచి మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ విజయ సంజీవని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి



సత్తాచాటిన గురుకులం బాలికలు



ప్రతిభను చూపిన బాలికలు

సంవత్సరం 66 మంది విద్యార్థినులకు 51మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఎంపీసీ గ్రూపు విద్యార్థిని సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామానికి చెందిన ఆర్ లక్ష్మి 500 మార్కులకు గాను 421 మార్కులు, బైపీసి గ్రూపు విద్యార్థిని త్రిపురాంతకం మండలం సామంతపూడి గ్రామం జె దివ్య 413 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. నూటికి నూరు శాతం ఫలితాలు సాధించుటలో కృషి చేసి, రాష్ట్ర స్థాయిలో విజయఢంకా మోగించిన ఏపీ గురుకులం డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ డి జయ, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందిని ప్రజలు అధికారులు ప్రశంసించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

మరోమారు కోడి కత్తి డ్రామా: అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-కొమరోలు: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరోమారు కోడికత్తి డ్రామాకు తెరలేపారని టిడిపి గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలో ఆదివారం నాడు అనేక గ్రామాలు కలియతిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెడ్డిచర్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. గతంలో జరిగిన కోడి కత్తి డ్రామాలో నిందితుడు శీను బయటకు వస్తే ఎక్కడ నిజాలు తెలుస్తాయోనని నిందితుడిని ఐదు సంవత్సరాల పాటు జైలు నుంచి బయటికి రానివ్వలేదని విమర్శించారు. మరోమారు సింపతితో ఓట్లు దండుకోవాలని జగన్ చూస్తున్నారని అన్నారు. తల్లిని, చెల్లిని రాష్ట్రం నుంచి తరిమేసిన వారికి రాష్ట్ర ప్రజలు సింపతి ఎలా చూపిస్తారని ప్రశ్నించారు.ప్రతి ఒక్కరికీ ఇంటి వద్ద పెన్షన్ అందించే కార్యక్రమం ఉంటుందని అన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, మైనార్టీ సభ్యురాలు షేక్ హసీనా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్


రేపల్లెలో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు


మార్టూరులో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఏలూరి

ప్రజాశక్తి - రేపల్లె

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ హక్కులపై జరుగుతున్న దాడిని ఎదుర్కోవడానికి ప్రజలు సిద్ధం కావాలిని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ కోరారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఆదివారం నిర్వహించారు. తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గాలి దానియేలు, కెవి లక్ష్మణరావు, వై కిషోర్, డి ధర్మరాజు, కె రమేష్, కె ఆశ్విరదాం, కె చిట్టిబాబు, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సభలో వైసిపి పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి మాట్లాడారు. అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్, చిత్రాల ఒబేద్ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు అమర్తలూరు మండల సమాఖ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎపిఎం రాంబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మార్టూరు రూరల్ : అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదర్శ నీయులని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు కొనియాడారు. స్థానిక నేతాజీ నగర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ రాష్ట్ర నాయకులు షేక్ మహ్మద్ బాషా స్థానిక గన్నవరం రోడ్డులో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సుజాత, క్రాంతి సీమ, బెంజిమెన్, ఇర్మియా, అచ్యుత రామరాజు, ఖాజా పాల్గొన్నారు.

వలపర్లలో ఉద్రిక్తత

అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఉద్రిక్తత నెలకొంది. కాలనికి చెందిన యువకులు డీజే సౌండ్‌తో ర్యాలీ నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోగా పోలీసులు అడ్డుకున్నారు. దింతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న మార్టూరు సీఐ ఎస్‌వి రాజశేఖరరెడ్డి అక్కడకు చేరుకొని ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున డీజేకు అనుమతి లేదని చెప్పారు. ర్యాలీలు కూడా నిర్వహించకూడదని సూచించారు.

భట్టిప్రోలు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు ఐ ముని లక్ష్మి అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. పంచాయతీ కార్యాలయం వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు తనయుడు తేజస్ పూలమాలవేసిన నివాళి అర్పించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా వాళ్ళులు అర్పించారు.

అద్దంకి : దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో–ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరావు ఆధ్వర్యంలో మణికేశ్వరం గ్రామంలోని యానాది సంఘంలో శ్రీ భ్రమరాంబిక మల్లేశ్వర స్వామి దేవస్థానం సభ్యులు మేకల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ కరీముల్లా, షేక్ రూల్స్ వల్లి, మౌలాలి, దాసరి బుల్లయ్య, మూకిటి శివ, మేకల ఆదినారాయణ పాల్గొన్నారు.

పంగులూరు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ముప్పవరంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్, వలపర్ల సుబ్బారావు, మాజీ డైరీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, మాజీ జడ్పిటిసి కరి వెంకట సుబ్బారావు, రవికుమార్, తెలగతోటి రాధాకృష్ణ మూర్తి, కుక్కపల్లి ఏడుకొండలు, రేణింగవరం మాజీ సర్పంచ్ ఏసోబు, పుష్పరాజు, సీమోను పాల్గొన్నారు.

చెరుకుపల్లి : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదర్శనీయుడని రేపల్లె వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ యువ నాయకులు డాక్టర్ ఈవూరి సృజన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నడింపల్లి, గూడవల్లి, కావూరు, ఆరుంబాక గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. వైసీపీ అభ్యర్థి డాక్టర్ గణేష్ స్వగృహంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

కొల్లూరు : అనంతవరంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మండలంలోని చిలుమూరులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు మురళీకృష్ణ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని వింజనంపాడు, పోలూరు, యద్దనపూడి, అనంతవరం, పూనూరు గ్రామాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళి అర్పించారు. కార్యక్రమంలో కె బెనర్జీ, సుభాష్, దాసు, మధు, డేనియల్, నాగేంద్ర బాబు, కిషోర్ బాబు, శ్రీనివాసరావు, రమేష్, దాసు పాల్గొన్నారు.

నిజాంపట్నం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య కోరారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల సహాధ్యక్షులు అబుల్ మాలిక్, జిల్లా కౌన్సిలర్ డి హరిబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివశంకర్, సుబ్రహ్మణ్యం, పాత్రికేయులు సాల్మన్ రాజు, సుబ్రహ్మణ్యం, వాసు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సర్వేయర్ ఏడుకొండలు ఎఎస్ఓ పుష్పలత, విఆర్ఓ సురేష్ పాల్గొన్నారు.

కొల్లూరు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ అభ్యర్థి బూరగా సుబ్బారావు నివాళి అర్పించారు. సిపిఎం నాయకులు బి సుబ్బారావు మాట్లాడుతూ అంటరాని తనంపై అంబేద్కర్ పోరాటం చేశారని అన్నారు.

బాపట్ల : బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్యప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. సి ప్రేమ్ చంద్, కె రవి బాబు, యాతం సతీష్ రాజా, వై నరేష్ బాబు, తోట రామాంజనేయులు, కత్తి నాగలక్ష్మి, జి శ్రీహరి, కె కొర్నేలియా, డి బెంజి, ఎటి నటరాజన్, టి హరిప్రసాద్ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అరుంబాక, చెరుకుపల్లి, కావూరు, నడింపల్లి గ్రామాల్లో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్, ఆయన తనయుడు డాక్టర్ ఈవూరు సృజన్ నివాళి అర్పించారు. అంబేద్కర్ చిరస్మరణీయులని కాంగ్రెస్ నాయకులు కూరేటి భూషణ్ కుమార్ అన్నారు. అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.


కొల్లూరు అనంతవరంలో అంబేద్కర్ జయంతి వేడుకలు


నిజాంపట్నంలో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న యుటిఎఫ్


లైబ్రరీకి టివి బహూకరిస్తున్న రోటరీ ప్రతినిధులు

రోటరీ ఆధ్వర్యంలో టివి బహూకరణ

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

రోటరీ క్లబ్ సెంటీనియల్ ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు, సెక్రటరీ రాజగోపాల్ అధ్యక్షతన మండలంలోని పూసపాడులో ఎన్‌టిఆర్ లైబ్రరీ ఆడిటోరియంకు కొమ్మాలపాటి కుటుంబ సభ్యుల సహకారాలతో ఎల్ఇడి టివి, గుంటూరు జెకెసి కాలేజీ రోడ్డులో వికాస్ ఇన్ హొటల్లో ఆడిటోరియం సభ్యులైన గ్రామ ప్రెసిడెంట్ ఘంటా బాబు, కరణం రమేష్. యార్లగడ్డ రామకృష్ణ. పిడికిటి శ్రీనివాసరావు, కరణం పూర్ణ, మండవ సహదేవరావుకు సిపిఎం భావన్నారాయణ, సీపీఐ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఆడిటర్ దామచర్ల శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు డాక్టర్ మద్దినేని సుధాకర్ అందించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పొంకల సుబ్రమణ్యం, వంశీ, నవీన్, చక్రవర్తి, సరిపూడి అనిల్, ఏటుకూరి రత్న, ఏనుగుల రమణ బాబు, యలమంచిలి వేణు, సిహెచ్ ఏడుకొండలు, వికాస్ ఇన్ హొటల్ ఎండి వి సురేష్, బోడపాటి ప్రభాకర్, మురళీ కృష్ణ, ఎం వీరయ్య, వేణు, వీరరాఘవ పాల్గొన్నారు.


పులివర్తి సోమయ్యకు జాతీయ విశిష్ట సేవ రత్న అవార్డు

పులివర్తికి సేవారత్న అవార్డు

ప్రజాశక్తి - కొల్లూరు

2000 సంవత్సరంలో ఎస్ ఇన్ఫో కంప్యూటర్ విద్యా సంస్థను స్థాపించి వేలాది మంది పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి వారిని ఉన్నత స్థాయికి తీసుకొచ్చినందుకు ఎపి విశ్వకర్మ సేవా ట్రస్ట్ అధినేత పులివర్తి సోమయ్యకు గుంటూరులోని తన్విక ఫంక్షన్ హాల్లో ఉగాది జాతీయ విశిష్ట సేవారత్న మహానంది అవార్డును అందజేశారు. విద్యాసంస్థ డైరెక్టర్ సోమయ్య మాట్లాడుతూ 2000లో కాంట్రాక్ట్ సంస్థ ఏర్పాటు చేసి ఎన్టీఆర్ ట్రస్టు, హార్వెస్ట్ ఇండియా, ఈరే మినిస్ట్రీ, గ్రేస్ ఫౌండేషన్, వేములపల్లి రవికిరణ్, ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూలు సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లోని 15వేల మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చి ప్రభుత్వ రంగ సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులు తెలంగాణ, బెంగుళూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో స్థిరపడ్డారని అన్నారు. దాతలు సహకారంతో పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు సోమయ్య తెలిపారు.


కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

పోలీసు బలగాల కవాతు

ప్రజాశక్తి - కారంచేడు

ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలు పర్యవేక్షించేందుకు పోలీసులు ఆదివారం కవాతు నిర్వహించారు. మండలంలోని కుంకలమర్రు, యర్రంవారిపాలెం, పోతినవారిపాలెం, ఆదిపూడి గ్రామాల్లో కవాతు చేశారు. ప్రజలంతా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చినగంజాం ఎస్ఐ శ్రీనివాసరావు చెప్పారు. కార్యక్రమంలో బిఎస్ఎఫ్ జవాన్లతో పాటు కారంచేడు ఎస్ఐ మధుబాబు, హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మం పాల్గొన్నారు

మహిళ పొదుపుతో కుటుంబానికి చేదోడు

ప్రజాశక్తి - పంగులూరు


సమాఖ్య అధ్యక్షురాలు నాగలక్ష్మి

మహిళలు పొదుపు పాటించే కుటుంబాలు ఎంతో ఆదాయంగా, ఆనందంగా జీవించే అవకాశం ఉందని డ్వాక్రా గ్రూపుల మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు బాచిన నాగలక్ష్మి అన్నారు. మండలంలో డ్వాక్రా మహిళలు పొదుపులో ముందున్నారని చెప్పారు. మహిళల పొదుపు దినోత్సవ సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. డ్వాక్రా మహిళలకు పొదుపు దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మహిళ పొదుపు అలవాటు చేసుకోవాలని చెప్పారు. ప్రతిరోజు ఎంతో కొంత పొదుపు చేయడం ద్వారా కుటుంబాల్లో ఆర్థిక బరోసా ఉంటుందని అన్నారు. మండలంలో 12వందల పొదుపు గ్రూపులు ఉన్నాయని తెలిపారు. అందులో సుమారు 12వేల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని చెప్పారు. ప్రతినెలా రూ.లక్షలు బ్యాంకుల్లో పొదుపు చేస్తున్నారని తెలిపారు. మహిళలు పొదుపు చేస్తే రుణ సౌకర్యం కల్పించేందుకు బ్యాంకర్లు ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. తద్వారా మహిళలకు అనేక రకాల రుణాలు ఇస్తున్నారని చెప్పారు. కుట్టు మిషన్లు, కిరాణా షాపులు, గేదెలు, గొర్రెల పెంపకం, బట్టల షాపుల వంటి అనేక రకాల చిల్లర వ్యాపారాలకు బ్యాంకర్లు రుణాలు ఇస్తున్నారని చెప్పారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రుణాలు, స్త్రీనిధి రుణాలు ఇస్తున్నారని చెప్పారు. ఏ విషయంలోనూ మహిళలు పురుషులకు తీసిపోరని చెప్పారు. స్వతహాగా బ్యాంకులకు వెళ్లి బ్యాంకుల్లో డబ్బులు డ్రా చేయటం, బ్యాంకు రుణాలు తీర్చటం అన్ని పనులు మహిళలు చేసుకుంటున్నారని చెప్పారు. భవిష్యత్తులో మహిళలు అనేక రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు కూడా మహిళలకు ఎంతో సహకారం అందిస్తూ ప్రోత్సహిస్తున్నారని చెప్పారు.



పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

వ్యాసరచనతో విద్యార్థుల్లో విజ్ఞానం

ప్రజాశక్తి - బాపట్ల

వ్యాసరచన పోటీలతో విద్యార్థుల్లో మరింత విజ్ఞానం పెరుగుతుందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు ఐద్వా సహకారంతో మోటూరు ఉదయం ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాసరచన, కథ చెబుదాం పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించడం తోపాటు పోటీ తత్వాన్ని పెంచేందుకు పోటీలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా నాయకులు టి సుభాషిణి పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న శంకటి కంటి వైద్యశాల డాక్టర్లు

325 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి - పర్చూరు

చిన్మయ మిషన్, పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా స్థానిక కోనపరెడ్డి ప్రమీల డిగ్రీ కళాశాల ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. శిబిరంలో 325మందికి పరీక్షలు చేసి 220 మందికి కంటికి శుక్లంల ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పాగోలు ఉదయభాస్కర్ తెలిపారు. శస్త్ర చికిత్సకు ఎంపిక చేసిన వారికి ఈనెల 16, 17, 18, 19తేదీల్లో శంకర్ కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కాసా అజయ్ బాబు, కటారి సత్యనారాయణ, కె వీరాంజనేయులు, టి భావనారాయణ, వి కాశీ, కె వెంకటేశ్వర్లు, ఓ నరసింహం పాల్గొన్నారు.

నేటి నుంచి చేపల వేట నిషేధం

ప్రజాశక్తి - నిజాంపట్నం

ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 15నుండి జూన్ 14వరకు సముద్ర జలాల్లో చేపల వేట నిషేధం విధిస్తున్నట్లు నిజాంపట్నం మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పి సాయి సందీప్ ఆదివారం తెలిపారు. చేపలు, రొయ్యల జాతులు సంతానోత్పత్తి కాలంలో తల్లి చేపలు, తల్లి రొయ్యలను సంరక్షించడం, వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం కోసం వేట విరామం ప్రకటించినట్లు తెలిపారు. దీని ద్వారా మత్స్య సంపద మరింత పెరుగుతుందని తెలిపారు. వేట నిషేధ కాలంలో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని అన్నారు. నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే బోటు యజమానులకు సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ చట్టం ఏపీఎంఎఫ్ఆర్ యాక్టు - 1994, సెక్షన్ - 4 ను ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బోట్లు, మత్స్య సంపదను స్వాధీనం చేసుకుని జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. వేట నిషేధం సక్రమంగా అమలయ్యేందుకు మత్స్యశాఖ, కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, నేవీ, రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళలకు అండగా ఉంటాం

ప్రజాశక్తి - శింగరాయకొండ

మాగుంట చారిటబుల్ ట్రస్ట్, సింగర్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళలకు అండగా ఉంటామని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి సతీమణి మాగుంట చందన అన్నారు. సోమరాజుపల్లెలోని పకీరుపాలెం, ఊళ్లపాలెంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాన్ని ఆదివారం సందర్శించారు. షేక్ నాసిర్, మాజీ ఎంపీపీ యన్నాబత్తిన మురళి, షేక్ రఫీ, షేక్ సంధాని, షేక్ ఫాజిల్, షేక్ సుభాని, ఊళ్లపాలెం సర్పంచ్ ప్రతినిధి పాకనాటి సుబ్బారెడ్డి, కోటిరెడ్డి, షేక్ మున్నా పాల్గొన్నారు.

రైజ్ కళాశాలలో ఫేర్‌వెల్ వేడుకలు

ప్రజాశక్తి - శింగరాయకొండ

టంగుటూరు మండలం వల్లూరు సమీపంలోని రైజ్ కష్ణసాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌లో సిఎస్‌సి, ఎంసిఏ విద్యార్థుల ఫేర్వెల్ వేడుకలు ఆదివారం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు కళాశాల చైర్మన్ ఇస్కాల చిన్న రంగమన్నారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డైరెక్టర్ డాక్టర్ ఏవి భాస్కరరావు, సిఎస్సి డాక్టర్ నారాయణరావు, ఎంసీఏ విభాగాధిపతి ఏవి రమణ పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి - కొండపి

అగ్నిమాపక వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వరకు జరుగుతాయని అగ్నిమాపక అధికారి సిహెచ్ వెంకటరావు తెలిపారు. కరపత్రాలు పంచి వారోత్సవాలు ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

విశ్వ బ్రాహ్మణ సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టగానే విశ్వ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించి, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు చెప్పారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం విశ్వ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విశ్వబ్రాహ్మణుల సమస్యలు టిడిపి అధిష్టానం దృష్టిలో ఉన్నాయని అన్నారు. అధికారం చేపట్టగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణులకు కమ్యూనిటీ స్థలాలు, భవనాలు నిర్మాణం వాటితో ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. కొల్లూరు, వెల్లటూరు గ్రామాల్లో గుడి, కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూగుంట్ల సాయిబాబా, విశ్వబ్రాహ్మణ సంఘం భట్టిప్రోలు, కొల్లూరు, వేమురు, అమర్తలూరు, చుండూరు మండలాల అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ, శ్యాంసుందర్, యలవర్తి మోహన్రావు, వెంకట సుధాకర్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న విశ్వ బ్రాహ్మణులు

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-చీమకుర్తి


స్థానిక పోలీసుస్టేషన్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి మేరుగు నాగార్జున పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, వైసిపి కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, తప్పెట బాబూరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు బి వెంకటరెడ్డి, మాణిక్యం పాల్గొన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె అక్బర్, చలువాదిశ్రీను, బి వసంతరావు, పర్వతం వెంకటేశ్వర్లు ,సోమా శ్రీను, ఎన్‌పి వెంకటేశ్వర్లు,చిరంజీవి పాల్గొన్నారు. కెవిపిఎస్, అణగారిన కులాల ఐక్య వేదిక, బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దుడ్డు వెంకటరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కె రాఘవ, మర్రి లక్ష్మీనారాయణ, పేరం శ్రీను, ఇ శంకర్, భాషా పాల్గొన్నారు.

కొండపి : పెట్లూరులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏసురత్నం పౌండేషన్ వ్యవస్థాపకుడు ఆరెతోటి బాబురావు, సర్పంచ్ ఆరెతోటి ఝాన్సీరాణి చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసి అన్నదానం చేశారు. స్థానిక పొగాకు బోర్డు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో అంబేద్కర్ జయంతి వెలుగొండ ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్ కె ఝాన్సీరాణి ఆద్వర్యంలో నిర్వహించారు.

శింగరాయకొండ : మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పంచాయతీలోని పోలీస్ స్టేషన్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, తన్నీరు ధర్మరాజు, చుక్కా కిరణ్ కుమార్, పులగుర కష్ణయ్య, చొప్పర వెంకన్న, షేక్ సలీం భాష, రాపూరి ప్రభావతి పాల్గొన్నారు. ఎంఎల్ఎ బాలవీరాంజనేయస్వామి తూర్పు నాయుడు పాలెం, టంగుటూరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. కామనీ విజయ్ కుమార్ పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీపతి సతీష్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. కాంగ్రెస్ ప్రెసిడెంట్ షేక్ నాయబ్ రసూల్, శ్రీపతి సురేష్, పవన్ పాల్గొన్నారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో కలికివాయ అంబేద్కర్ కాలనీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ కార్యదర్శి ప్రేమల బాబురావు, కసుకుర్తి ప్రసాదు, బొడ్డు అశోక్, కొప్పోలు మల్లికార్జున్, పిడుగురాళ్ల మహర్షి, బండి సాకేత్, కసుకుర్తి జై కుమార్ పాల్గొన్నారు.



చిత్రపటం వద్ద పూలమాల వేస్తున్న మంత్రి సురేష్



విగ్రహానికి వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

దాడిపై ప్రత్యేక దర్యాప్తు చేయాలి : మంత్రి సురేష్

ప్రజాశక్తి - శింగరాయకొండ

సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద జరిగిన దాడి విషయంలో ప్రత్యేక దర్యాప్తు సంస్థతో దర్యాప్తు చేయించాలని మంత్రి డాక్టర్ సురేష్ కోరారు. స్థానిక వైసిపి నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ప్రతి పక్షాలు జనాలను చూసి ఓర్వలేక దాడులకు దిగుతుందన్నారు. వైసిపి వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, యనమల మాధవి, తన్నీరు ధర్మరాజు, తన్నీరు రామకష్ణ, కుంచాల సాయి, వేణు, కనుమల మాజీ సర్పంచ్ తన్నీరు రమణయ్య పాల్గొన్నారు.

మార్కాపురం : జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైసిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు ఖండించారు. స్థానిక కోర్టు కూడలిలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎపి ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్‌అలీబేగ్, ఎంఎంసి మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, కంది కొండారెడ్డి, బూదాల సతీష్, గుంటక వెంకటరెడ్డి, రహంతుల్లా, బాబి, షేక్ షెక్షావలి పాల్గొన్నారు.

స్వామి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - శింగరాయకొండ

టంగుటూరు మండలం కందులూరు వైసిపికి చెందిన 50కుటుంబాలు కొండపి ఎంఎల్ఎ డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరారు. టిడిపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్, బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సోమరాజు పల్లి పంచాయతీ టిడిపి అధ్యక్షుడు శీలం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అలహరి బాలాజీ, అలహరి సుబ్బారావు, శీలం లక్ష్మి, శీలం వెంకట్రావు, గుండ్రెడ్డి శివప్రసాద్ టిడిపిలో చేరారు. వీరిని ఎంఎల్ఎ స్వామి ఆహ్వానించారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ స్వామి



జగన్మోహన్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్న యడం బాలాజీ

దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి - పర్చూరు

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై బెజవాడలో జరిగిన దాడిని వైసీపీ అభ్యర్థి యడం బాలాజీ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాల హేయమైన చర్యగా పేర్కొన్నారు. స్థానిక బొమ్మల సెంటర్లో అంబేద్కర్ జయంతి సభలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మేకా ఆనంద కుమారి, వైస్ ఎంపిపి కోటా ప్రసన్న, సర్పంచ్ మల్లా అంజమ్మ, మాజీ ఎంపిపి కోటా హరిప్రసాద్, వైసిపి మండల అధ్యక్షులు కఠారి అప్పారావు, మైలా చిన్న నాగేశ్వరరావు, మాచవరపు రవికుమార్, కట్టా రత్నరాజు, తులసి శివనాగేశ్వరరావు, కోటా శ్రీనివాసరావు, గాజుల రమేష్, దాసరి వెంకట్రావ్, ఆకుల హేమంత్ పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న రోటరీ ప్రతినిధులు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక బొమ్మల సెంటర్, గుంటూరు రోడ్డులోని అభయాంజనేయ స్వామి గుడి వద్ద రోటరీ క్లబ్, సపోర్టు సంయుక్తంగా కొమ్మాలపాటి బ్రహ్మానందం జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో చలువ పందిళ్లు ఎర్పాటు చేసి కొత్త కుండలతో మినరల్ వాటర్ చలివేంద్రంలు మాజీ ఎంపిపి అధ్యక్షుడు కోట హరిప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేసవి పూర్తయ్యేవరకు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్య దర్శి పంబి సదానందరెడ్డి, సపోర్ట్ అధ్యక్ష, కార్యదర్శులు తెళ్ల రమేష్ చంద్ర, దండా శ్రీనివాసరావు, తోకల కృష్ణ మోహన్, కోట శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, మున్నంగి వెంకట సుబ్బయ్య, పోలిశెట్టి చంద్రం, పాబోలు వెంకన్న, మానుకొండ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



బాధితులకు సరుకులు అందజేస్తున్న శాలెం రాజ్

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలం తడికలపూడిలో ఇటీవల అగ్నిప్రమాదంలో ఇళ్లు దగ్ధమైన నిస్సహాయ స్థితిలో ఉన్న బాధితులకు పల్లెకోన గ్రామానికి చెందిన గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యవసర సరుకులు, దుస్తులు, వంట పాత్రలు ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెం రాజు అందించారు. ఆపదలో ఉన్న వారిని తమ ఫౌండేషన్ ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో పల్లికొండ టిడిపి నాయకులు రామకోటేశ్వరరావు, కుమారస్వామి, రాయల ప్రసాద్, ఎంపిటిసి దున్న తిరుపతి బాబు పాల్గొన్నారు.

ప్రజాప్రభుత్వం తెలుగుదేశంతోనే సాధ్యం

టిడిపి కొండపి అభ్యర్థి స్వామి

ప్రజాశక్తి-కొండపి

ప్రతి సామాన్యుడికి సంక్షేమం అందించే ప్రజాప్రభుత్వం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మండలంలోని కట్టావారిపాలెం గ్రామానికి చెందిన వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్‌తో పాటు మరో 10 కుటుంబాలు ఎమ్మెల్యే స్వామి సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే స్వామి కండువాలు కప్పి.. తెలుగుదేశంలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వైసిపి సోషల్ మీడిమా కోఆర్డినేటర్ కుంచాల ప్రసాదు,


యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న స్వామి

తన్నీరు లక్ష్మయ్య, తన్నీరు హరికృష్ణతో పాటు మరో 10 కుటుంబాలు వారు ఉన్నారు. కార్యక్రమంలో కట్టావారిపాలెం గ్రామ నాయకులు రావెళ్ల రఘునాథబాబు, అనుమాల ప్రసాద్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు నివాళి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జాలా అంజయ్య

ప్రజాశక్తి-చీమకుర్తి

రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్, పూలేలకు ఇచ్చే నిజమైన నివాళి అని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు జాలా అంజయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అంబేద్కర్,పూలేల జయంతి వారోత్సవాల సంధర్భంగా బొడ్డపాటి చెంచారావు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి.. మాట్లాడారు. కార్యక్రమానికి రైతుసంఘం మండల అధ్యక్షులు బెజవాడ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జాలా అంజయ్య

సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకటరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పొత్తూరి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోరంట్ల ప్రసాద్ పాల్గొన్నారు.

వైసిపి గూండాలను

ప్రజల మద్దతుతో తరిమికొడతాం..

టిడిపి బాపట్ల అభ్యర్థి నరేంద్రవర్మ

ప్రజాశక్తి-బాపట్ల

వైసిపి గూండాలను ప్రజల మద్దతుతో తరిమికొడతానని బాపట్ల నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా జమ్మలపాలెం ఫ్లైఓవర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి శాంతియుతంగా నివాళుల ర్పిస్తున్న టిడిపి నాయకులు కార్యకర్తలపై వైసీపి మూకలు ప్రత్యక్ష దాడులను ఖండిస్తూ టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నరేంద్ర వర్మ, కృష్ణప్రసాద్ మాట్లాడారు. అంబేద్కర్ జయంతి రోజే ఆయన సాక్షిగా దళితులపై, మహిళలపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగు


మాట్లాడుతున్న నరేంద్రవర్మ

మహిళా అధ్యక్షురాలు పల్లం సరోజని, బాపట్ల అంబేద్కర్ సేవా సమాజ అధ్యక్షులు దగ్గుమల్లి కిరణ్ కుమార్, జనసేన పార్టీ సమ న్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ పాల్గొన్నారు.

సేవ చేసేందుకే జగనన్న పంపారు

వైసిపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఈ ప్రాంతానికి సేవ చేసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనను ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పంపారని వైసీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌తో కలిసి ఆత్మీయ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి కరువు కాటకాలు నివారించేందుకు కృషి చేస్తానని తెలిపారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తండ్రి రాజారెడ్డి దగ్గర నుంచి 36 ఏళ్లుగా వైఎస్ కుటుంబంతోనే ఉన్నానని చెప్పారు.తాటిపర్తి చంద్రశేఖర్‌తో కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్


మాట్లాడుతున్న చెవిరెడ్డి

మాట్లాడుతూ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెన్నా హనుమారెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసీపీ మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, గంటా వెంకటరమణారెడ్డి, త్రిపురాంతకం దేవస్థానం చైర్మన్ ఐవి సుబ్బారావు, ఎంపిపి గుమ్మా పద్మజ యల్లేష్, పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే ప్రజల కర్తవ్యం

అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో ఆయన రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడమే నేడు ప్రజల ముందున్న కర్తవ్యమని పలువురు వక్తలు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఆదివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శులు సిహెచ్ వినోద్, కెఎఫ్ బాబు, టి తిరుపతిరావు, కెవిపిఎస్ రాష్ట్ర


అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కమిటి సభ్యులు అట్లూరి రాఘవులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జన విజ్ఞాన వేదిక నగర కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం ఎల్‌బిజి భవన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. అక్కడున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు, రమణమ్మ, జనవిజ్ఞాన వేదిక నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్‌వి రంగారెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ ఆధ్వర్యంలో..

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేష్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక అద్దంకి బస్టాండ్‌లోని ఒకటో మస్టర్ పాయింట్ వద్ద కార్మికులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసులు, యూనియన్ నాయకులు ఎం బాబు, సిహెచ్ అక్కేశ్వరరావు, బి రామారావు, ఎద్దు రవికుమార్, బి చిన్నబ్బాయి, బి అరుణ, కె మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.


వరికూటికి శుభాకాంక్షలు చెబుతున్న దృశ్యం

'వరికూటి' వివాహ వార్షికోత్సవం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వైసిపి వేమూరు నియోజకవర్గ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు, వరలక్ష్మీ దంపతుల వివాహ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. చుండూరు మండలం ఎడ్లపాడు ప్రచార పర్యటనలో ఉన్న అశోక్‌బాబు దంపతులను వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలతో సత్కరించారు. భట్టిప్రోలు ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీలు అశోక్ బాబు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా 'కోటపాటి'

ప్రజాశక్తి-పామూరు


కోటపాటి

టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధనరావును పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా జనార్ధనరావుకు మండల టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసరావు, బొల్లా నరసింహారావు, బాల బ్రహ్మం, ఇర్రి కోటిరెడ్డి అభినందనలు తెలిపారు.

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి: కోన

ప్రజాశక్తి-బాపట్ల

అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిరంతరం శ్రమిస్తున్నారని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌పై జరిగిన దాడిని ఎమ్మెల్యే కోన తీవ్రంగా ఖండించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కోన

చేశారు. కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, వడ్డీముక్కల డేవిడ్, చింతల రాజశేఖర్, జోగి రాజా, కెనడి, జోసఫ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-గిద్దలూరు

బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ అని నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల పెద్ద రంగస్వామి అన్నారు. ఆయన ఆదివారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సిపిఎం నాయకులు ఎ ఆవులయ్య, థామస్, కాంగ్రెస్ నాయకులు సింగంశెట్టి నాగరాజు, షేక్ జమాల్ సాహెబ్, పిక్కిలి


కరపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణను చూసి..

ఓర్వలేకే జగన్‌పై రాళ్ల దాడి

వైసిపి దర్శి అభ్యర్థి బూచేపల్లి


ప్రచారంలో బూచేపల్లి కుటుంబం

ప్రజాశక్తి-దర్శి

ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై విజయవాడలో రాళ్లతో దాడి చేశారని వైసిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పొదిలి రోడ్‌లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా వైసీపీ శ్రేణులు జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి శివప్రసాద్‌రెడ్డి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బస్సు యాత్రలో ప్రజాస్పందన విపరీతంగా ఉందని, అలాంటి ముఖ్యమంత్రిపై దాడి చేయడం అమానుషమన్నారు. వచ్చే ఎన్నికల్లో 175/175 సీట్లు వైసిపికి ప్రజలు ఓట్లు వేస్తారని పట్టం కడతారని, జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. తాళ్లూరులో కూడా వైసిపి శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆదివారం సాయంత్రం ముండ్లమూరు మండలం ఈదర భీమవరం గ్రామాలలో జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ నందినితో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమాలలో ముండ్లమూరు ఎంపీపీ సుంకర సునీత,


నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న బూచేపల్లి

బ్రహ్మానందరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మిల్లర్ బుజ్జి, దర్శి ఎంపీపీ గొల్లపాటి సుధారాణి, అచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, తూము సుబ్బారెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు కుమ్మిత అంజిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, డాక్టర్ ఎస్ఎం బాషా, మాజీ ఎంపీపీలు ఇత్తడి దేవదానం, మధుసూదన్‌రెడ్డి, గొల్లపాటి మోషే, సర్పంచులు అనుమలమూడి సుజాత, వెంకట్రావు, బొంగల పద్మావతి, శ్రీనివాస్‌రెడ్డి, ఇరుగుల కొండారెడ్డి, మేకల వెంకటేశ్వరరెడ్డి, వాలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.